క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన ఫిజిక్స్ బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 2024 – 25 సంవత్సరానికి గాను మోడల్ స్కూల్‌లో బోధించడానికి ఎమ్మెస్సీ, బీఈడీ విద్యార్హత ఉన్న వారు సంబంధిత సర్టిఫికెట్లతో ఈ నెల 26వ తేదీలోగా మోడల్ స్కూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఐటీఐలో ప్రవేశాలకు..

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీ విజ్ఞాన్ ఐటీఐ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఐదవ విడత ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.హరికుమార్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గలవారు ఈ నెల 28 వరకు ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని దరఖాస్తు సెట్, టెన్త్ మెమో, పాస్‌ఫొటో, టీసీ, స్టడీ సర్టిఫికెట్ తీసుకొని కళాశాలలో సమర్పించాలని కోరారు. వివరాలకు 9110513272 సెల్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ మట్టపల్లి నర్సమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు భుక్యా సంజీవ్ నాయక్, మాజీ ఎంపీపీలు ధరావతు కుమారిబాబు నాయక్, రౌతు నర్సింహారావు, మారిపెద్ది శ్రీనివాస్, జూలకంటి సుధాకర్ రెడ్డి, రావిచెట్టు సత్యం, ఉట్కూరి సైదులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



తిరుమలగిరిలో చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి : బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా వర్తిస్తుందని, కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ ఉంటుందని మాజీ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం పలువురు కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల బీమా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి, తెడ్డు భాస్కర్, సందీప్, భిక్షం, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రం సందర్శన



సైదిరెడ్డిని సన్మానిస్తున్న క్షేత్ర నిర్వాహకులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని మంగళవారం హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత శానంపూడి సైదిరెడ్డి సందర్శించారు. క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దనస్వామి-రజిత దంపతులు సైదిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో గణపురం నరేష్, ధర్మజాగరణ సమితి ప్రతినిధులు బంటు శ్రీనివాస్, నర్యానాయక్, అర్చకులు వికాస్‌పాండే, అంకిత్‌పాండే, శ్రీరాంపాండే తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద విక్రయాలకు వేలం

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ దేవాలయం ఆవరణలో మంగళవారం పూలు, పండ్లు విక్రయాలకు, పచ్చి కొబ్బరి చిప్పలు సేకరించేందుకు వేలం పాట నిర్వహించారు. పూలు, పండ్ల వేలాన్ని నెమ్మికల్‌కు చెందిన యడవెల్లి మధు రూ.3.20లక్షలకు దక్కించుకున్నాడు. మహేష్ అనే యువకుడు పచ్చి కొబ్బరి చిప్పలను సేకరించే హక్కును రూ.3.53లక్షలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ నల్లగొండ ఇన్‌స్పెక్టర్ సుమతి, ఈఓ కె. కుశలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దండు మైసమ్మ దేవాలయం ఆవరణలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

మెరుగైన సేవలు అందించేందుకు కృషి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న పలు వార్డుల కౌన్సిలర్లు

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ
- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై చర్చ

సూర్యాపేట : ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా పట్టణానికి రోజుకు 21 ఎంఎల్‌డీ నీరు రావాల్సి ఉండగా కేవలం 17 ఎంఎల్‌డీ వస్తుందని, దీనివల్ల ప్రజలకు సకాలంలో నీటి సరఫరా కావడం లేదన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు.

సమస్యలను ప్రస్తావించిన కౌన్సిలర్లు..

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. దసరా, బతుకమ్మ పండుగల నిర్వహణ కోసం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుకు రూ.50వేలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ స్పందిస్తూ దసరా, బతుకమ్మ పండుగల నిర్వహణ కోసం ప్రతి వార్డుకు రూ.50వేలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా మారిందని, ప్రజలకు నీళ్లు సరిపోవడం లేదని పలువురు కౌన్సిలర్లు తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజలు విష జ్వరాలతో బాధ పడుతున్నారని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో పేదలకు మెరుగైన చికిత్స అందే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు ఆస్పత్రులలో అధిక డబ్బులు వసూలు చేయడంతో పేదలకు వైద్యం భారంగా మారిందని సభ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని వార్డులలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడం లేదని, డ్రెయినేజీలు శుభ్రం చేయడం లేదని పలువురు కౌన్సిలర్‌లు తెలియజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపాలిటీలోని ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై సీఈఓ, డీపీఓల సమీక్ష



ఎంపీడీఓలతో సమావేశం నిర్వహిస్తున్న సీఈఓ అప్పారావు, డీపీఓ నారాయణరెడ్డి

అర్వపల్లి : రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా చేపట్టిన ఓటర్ల విభజనపై మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గంలోని 6మండలాల ఎంపీడీఓలతో అర్వపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, డీపీఓ నారాయణరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 28న ఓటర్ల తుది జాబితాను ఎంపీడీఓ, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మండలాల వారీగా సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీఓలు తుమ్మల పవన్‌కుమార్, శేషుకుమార్, లాజర్, దార శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ కె.మారయ్య, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



వరి పంటను పరిశీలిస్తున్న అధికారి శ్రీధర్‌రెడ్డి

పెన్‌పహాడ్ : వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని ఎర్రబోయిన సైదులు వరి పొలాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. వరిలో ఆకుచుట్ట పురుగు, దోమపోటు, కాండం తొలుచు పురుగు ఉధృతి ఉన్నట్లు పేర్కొన్నారు. పంటకు తెగుళ్ల నివారణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మెరుగైన దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి. అనిల్‌కుమార్, ఏఈఓ లు సంధ్య, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మాణం ఆపాలని వినతి



తిరుమలగిరిలో వినతిపత్రం ఇస్తున్న వ్యాపారులు, ఇళ్ల యజమానులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని వలిగొండ-తొర్రూరు రోడ్డుపై నిర్మించే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపాలని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్‌కు మంగళవారం అఖిల పక్షం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిరు వ్యాపారులు, ఇంటి యజమానులు, దుకాణదారులు ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. అండర్‌పాస్ లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం ఆపడానికి ప్రయత్నిస్తానని, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, సామ అంజనేయులు, సుంకరి జనార్దన్, బత్తుల శ్రీను, చేను శ్రీనివాస్, రాంప్రభు, గజ్జెల్లి శేఖర్, కడెం మల్లయ్య, గుండా భాస్కర్, కిష్టునాయక్, రామచందర్ గౌడ్, కడెం మల్లయ్య, రామ్మూర్తి గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



అర్వపల్లి : కాంగ్రెస్‌లో చేరిన పర్సాయపల్లికి చెందిన నాయకులతో ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామ పంచాయతీ ఆవాసం తొట్టిబావితండా, పర్సాయపల్లికి చెందిన మాలోతు బిక్కు, నర్సింహ, మాజీ వార్డు సభ్యురాలు సంతోషలచ్చిరాం, గుగులోతు భద్రు, పంది చినమల్లయ్య, వీరస్వామి, పోలెపాక యల్లమ్మ, మాలోతు మంగమ్మ, పంది దేవయ్యతో పాటు 20 కుటుంబాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దండ వీరారెడ్డి, మాజీ సర్పంచ్ వంగూరి కనకమ్మ, కొరపిడత పద్మ, జెట్టి కరుణాకర్, బొడ్డు సత్తయ్య, పంది యాదగిరి, మరిపల్లి సైదులు, కుంభం సోమయ్య పాల్గొన్నారు.

గ్యాస్ లబ్ధి.. మహిళలకు ఆర్థిక వృద్ధి

- నాగారం మండలంలో 4,116 మందికి వర్తింపు
- లబ్ధిదారులకు రాయితీ గుర్తింపు పత్రాల పంపిణీ



నాగారంలో లబ్ధిదారులకు రాయితీ పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు

నాగారం : మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో 'మహాలక్ష్మి' ఒకటి. గ్యాస్ సిలిండర్‌కు రాయితీ పథకాన్ని వర్తింపజేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే కొన్నాళ్లుగా అర్జీలు స్వీకరించిన అధికారులు.. రాయితీ నగదును మహిళల బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారు. వారికి ఈ నెల 13 నుంచి రాయితీ గుర్తింపు పత్రాలు అందజేసి అర్హులైన అందరికీ పథకాన్ని వర్తింపజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

లబ్ధిదారుకు రూ.500 రాయితీ..

నాగారం మండల పరిధిలో 14 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇండియన్, భారత్ గ్యాస్ కంపెనీల సిలిండర్లను ప్రజలు వినియోగిస్తున్నారు. మండల వ్యాప్తంగా 4,116 మంది లబ్ధిదారులకు సిలిండర్ తీసుకున్నప్పుడల్లా రూ.500లు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి. మండల పరిషత్ అధికారులు మహాలక్ష్మి పథకాన్ని లబ్ధిదారులకు వివరించి, రాయితీ గుర్తింపు పత్రాలను పంపిణీ చేస్తున్నారు.

దరఖాస్తులకు అవకాశం..

ప్రభుత్వం ఇప్పటికే గ్యాస్ రాయితీ అమలు చేస్తుండగా.. అర్హులై ఉండి సబ్సిడీ వర్తించని వారు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. అర్హులైన వారు రాయితీ గ్యాస్ పథకం (మహాలక్ష్మి) కోసం ఆధార్, గ్యాస్ కంపెనీ పుస్తకం, బ్యాంకు ఖాతా వంటి వివరాల పత్రాలను దరఖాస్తులో అందజేయాలి. అధికారులు ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసి అర్హులైన వారికి పథకం వర్తింపజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రాయితీ పత్రాలు అందజేస్తున్నాం



మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రభుత్వం నుంచి మంజూరైన రాయితీ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నాం. సబ్సిడీ గ్యాస్‌కు సంబంధించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. సబ్సిడీ వర్తించని అర్హులైన వారు ఉంటే ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో తమ పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చు.

– ధార శ్రీనివాస్, ఎంపీడీఓ, నాగారం

తెలుగు విశ్వవిద్యాలయం పేరు మారిస్తే సహించం



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

తుంగతుర్తి : హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మారిస్తే సహించేది లేదని ఆర్యవైశ్య సంఘం జిల్లా పొలిటికల్ చైర్మన్ తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో నిర్ణయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశెట్టి వెంకన్న, తల్లాడా కేదారి, తల్లాడ శ్రీను, బండారు నాగన్న, తల్లాడ భిక్షం, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

పెన్‌పహాడ్ : బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని ఏపీఎం అజయ్‌నాయక్ అన్నారు. మంగళవారం కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టం 2006పై మహిళలకు అవగాహన కల్పించి మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. బాల్య వివాహ రహిత మండలంగా మార్చేందుకు కృషి చేయాలని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ సోమన్న, శ్రీనిధి మేనేజర్ జ్యోతి, ఎంఎస్ అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి నాగమణి, ఉపేంద్ర, స్వరూప, వీఓఏలు, మహిళలు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆత్మకూరు మండల నూతన కమిటీని మంగళవారం జిల్లా అధ్యక్షుడు సోంబాబు, ఎన్నికల అధికారి వెంకటయ్య సమక్షంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పి.కరుణాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా మేక వంశీ, ఉపాధ్యక్షులుగా జి.విజయకుమార్ బి.జ్యోతి, కోశాధికారిగా జె.లింగస్వామి, కార్యదర్శులుగా వనమాల శ్రీనివాస్, పి.కనకమ్మ, బి.లింగయ్య, కె.వసంత, జి.వీరు, బాణాల రమేష్, మండల ఆడిట్ కన్వీనర్‌గా సన్నీళ్ల అంజయ్య, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కన్వీనర్‌గా జి.రమేష్, మండల ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా ఎలగందుల సుభాష్ చంద్ర బోస్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



తుంగతుర్తిలో జాతీయ సేవా దినోత్సవంలో పాల్గొన్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు



తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్‌లో మొక్క నాటుతున్న అధికారులు, ఉపాధ్యాయులు

తుంగతుర్తి : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కళాశాల ప్రిన్సిపల్ రాజమోహన్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంగా భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1, 2 ఆధ్వర్యంలో జాతీయ సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో చెత్తా, చెదారం, కంపచెట్లు, పిచ్చిమొక్కలను తొలగించే పనుల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు పజ్జూరి పుల్లయ్య, పాకాల గణేష్, అధ్యాపకులు మధుకర్, భగత్‌సింగ్, నాగయ్య, రాంబాబు, ప్రవీణ్, ప్రదీప్, నాగేశ్వర్‌రావు, అనిత, దయాకర్, సంతోష్, సోనిప్రియ, సిబ్బంది భిక్షం, వీరయ్య, భూమన్న పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

తిరుమలగిరి : ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనంతారం మోడల్ స్కూల్‌లో విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంజీవ్, వార్డు ఆఫీసర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది సభ లోగో ఆవిష్కరణ



లోగో ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

తిరుమలగిరి : పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాల సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కేంద్రంలో లోగో ఆవిష్కరించారు. పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, టీపీటీఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు వాసం ప్రభాకర్, బొక్కరాజు తిరుపతి, బొడ్డు శంకర్, రాంరెడ్డి, జాజుల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న ఎంఈఓ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు సిద్ధం కావడానికి స్టడీ మెటీయల్ అందజేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి సహకారంతో ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను ఎంఈఓ బాలునాయక్ మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



అంగన్‌వాడీ కేంద్రంలో కోడి గుడ్లు పరిశీలిస్తున్న అధికారి నర్సింహారావు

తిరుమలగిరి : అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని టీడబ్ల్యూఓ నర్సింహారావు అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1, 7 అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ, అండాలు, శోభ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు వైద్యపరీక్షలు



తిమ్మాపురంలో గ్రామపంచాయతీ కార్మికులకు వైద్యపరీక్షలు చేస్తున్న సీహెచ్‌ఓ బిచ్చునాయక్



నూతనకల్ : పంచాయతీ కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులకు మండల సామాజిక ఆరోగ్య అధికారి ఎం.బిచ్చునాయక్ మంగళవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ దుర్గమ్మ, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బంది నిర్వహించే వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని రోగాల బారి నుంచి కాపాడుకోవాలని సీహెచ్‌ఓ శరణ్‌నాయక్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని తాళ్లసింగారంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులతోపాటు గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపారు. జ్వర పీడితులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిలకత్తుల సుధాకర్‌గౌడ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు రూ.5 వేల గౌరవ వేతనం ఇవ్వాలి

అర్వపల్లి : రేషన్ డీలర్లకు నెలకు రూ.5 వేల గౌరవ వేతనం చెల్లించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షురాలు దండ అరుణభద్రారెడ్డి, గౌరవాధ్యక్షుడు మామిడి శ్రీను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో జరిగే రేషన్ డీలర్ల సంఘం బహిరంగ సభకు మంగళవారం ర్యాలీగా వెళ్లారు. క్వింటాకు రూ.300 కమీషన్ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి సుభద్ర, కుంభం మల్లయ్యగౌడ్, వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

నాగారం : రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని పటాన్‌చెరువులో నిర్వహించే రాష్ట్ర రేషన్ డీలర్ల బహిరంగ సభకు మంగళవారం మండలంలోని రేషన్ డీలర్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షురాలు పాశం సరస్వతిమధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. రేషన్ డీలర్లు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. హైదరాబాద్‌కు తరలిన వారిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు తడకమళ్ల నాగమల్లయ్య, పుష్పాంజలి, వినిత, మట్టమ్మ, దేవకమ్మ, రజిత, ఉప్పలయ్య, లింగయ్య, నరేష్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన రేషన్ డీలర్లు

నూతనకల్ : సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని పటాన్‌చెరువులో నిర్వహిస్తున్న రేషన్ డీలర్ల రాష్ట్ర మహాసభకు నూతనకల్ మండల కేంద్రం నుంచి రేషన్ డీలర్లు మంగళవారం తరలివెళ్లారు. తరలిన వారిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కాసోజు శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఎండీ. జహంగీర్, జూలూరి కృష్ణమూర్తి, బోర వెంకన్న, మరికంటి సంజీవ, అలీపురం కృష్ణారెడ్డి, శ్రీపాద అశోక్, గంధసిరి భద్రాచలం, మారగాని మారయ్య, అనంతుల కోటయ్య తదితరులు ఉన్నారు.

'పేట' ఎంఈఓగా శ్రీనివాస్‌గౌడ్



సూర్యాపేట : సూర్యాపేట మండల విద్యాధికారిగా సోలిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శేషగాని శ్రీనివాస్ గౌడ్ పూర్తి అదనపు బాధ్యతలతో నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం మండల నోడల్ అధికారిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

కోదాడరూరల్ : పౌష్టికాహారంతోనే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత, కార్యదర్శి అహ్మదా, అంగన్‌వాడీ టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సాయం అభినందనీయం



దుస్తులు పంపిణీ చేస్తున్న అధ్యాపకుడు సతీష్

సూర్యాపేటటౌన్ : దాతలు ముందుకొచ్చి గత సంవత్సరం, ఈ ఏడాది పేద విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు అందజేయడం అభినందనీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పెరుమాళ్ల యాదయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15మంది నిరుపేద విద్యార్థులకు ఏకరూప దుస్తులను అధ్యాపకుడు డాక్టర్ జి.సతీష్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

అర్వపల్లి : పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఎన్‌ఓ కుంభం ప్రభాకర్, పాఠశాల చైర్‌పర్సన్ కుంభం వెంకటరమణ,వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు, పీడీ పి.మల్లేష్, పీడీలు, పీఈటీలు ఎల్.సైదులు, సీహెచ్.దాసయ్య, బి.సైదులు, లలిత, నాగమణి, నవ్యశ్రీ పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ బాలునాయక్